కథ

# అయినవాళ్ళం మహాప్రభో?!

సాయంత్రం నాలుగున్నర దాటింది. మా యూనిట్‌లో కూచుని టి.వి.లో 'ఋతురాగాలు' చూస్తూ అనుకుంటున్నాను. "ఇంత చక్కటి సమకాలీన నవల రాసిన రచయిత్రి ఈ పేరెందుకు పెట్టిందబ్బా! సవ్యంగా ఆలోచించినా, మానసిక రోగులకి వెంటనే తోచే అపసవ్యపు అర్థం తీసినా కూడా అటువంటి రాగాలేవీ ఈ సీరియల్‌లో పాత్రలు తీయటం లేదే!"



డా॥ సోమరాజు సుశీల

## అవకాశం రాని

## రాశి

*జగపతి బాబు, శ్రీకాంత్, వడ్డే నవీన్, రాజశేఖర్, పృథ్వీ, జె.డి.చక్రవర్తి, ఆనంద్ ఇలాంటి హీరోల పక్కన సక్సెస్‌ఫుల్ చిత్రాల్లో నటించి తనకో ఫాలోయింగ్ ఏర్పర్చుకున్న రాశికి టాప్ హీరో లైన చిరంజీవి, నాగార్జున, వెంకటేష్‌లతో నటించే అవకాశం ఇంకా రాలేదని బెంగగా ఉందట. బెంగ తీరే రోజు ఎప్పుడొస్తుందో?*



లక్ష్మి ఏదో మహా కష్టపడి పోతున్నట్లు మొహం పెట్టుకుని నా గదిలోకి వచ్చింది.

"సూడమ్మా, ఈ రాజు ఇప్పటికిప్పుడు ఐదు: కాపీలు కావాలంటాడు. అందరి చాయిలయినంక ఏడనుండమ్మా ఇన్ని కాపీలు కలిపేది?" అను కుంటూ.

"ఇలాంటి విషయాలకి నాదాకా రావద్దని చెప్పావా? మస్తాన్ దగ్గర ఆరు చాయ్‌లు తెప్పించి వేడి చేసి మన కప్పుల్లో పోసి పైకి తీసుకెళ్లు."

అసలింతకీ ఎవరొచ్చారు చెప్మా! "రాజూ! ఎవరొచ్చారు?"

"ఐదారుగురు వచ్చారమ్మా, ఎవరో చంద్రబాబు గారంట, మిమ్మల్ని పిలుస్తున్నారమ్మా!"

"ఎవరో అంటారేమిటయ్యా! మన సిం.ఎం. గారేమో!"

"కాదమ్మా! మన సిం.ఎం. గారిలా లేరమ్మా, ఈయనెవరో మంచి సూట్లో దర్జాగా ఉన్నారమ్మా"

"గడ్డమూ, చేతిలో కంప్యూటరూ ఉన్నాయా?"

"ఆ చేతిలో ఏదో ఉందమ్మా! గడ్డమయితే అలానే ఉందమ్మా"

"చంపావయ్యా బాబు! సాక్షాత్తు మన సిం.ఎం. గారే! కొత్తగా అమెరికా వెళ్లొచ్చారు కాబట్టి కొన్నాళ్లానిగారింవుంటుంది. నీ తెలివి సంతకెళ్ల! అంత పెద్ద వాళ్లొస్తే నాతో తిన్నగా చెప్పకుండా లక్ష్మితో కాఫీ కోసం జగడమాడుతున్నావా?"

"అంటే బుతురాగాలొస్తుంటే డిస్టర్బ్ చేయద్దన్నారు కదా అని వెంటనే చెప్పలేదమ్మా, అమ్మా మన బ్యాంకు ఓ.డి. సంగతి వీరికి చెప్తే అవుతుందేమోనమ్మా!"

"నీ తలకాయ! బ్యాంకులు ఈయన కింద ఉండవు: వాళ్లు ఈయన మాట వినాల్సిన అవసరం లేదు. నీ దిక్కుమాలిన సలహాలు పక్కన పెట్టి మన సార్‌ని కూడా పైకి రమ్మని చెప్పు! ఇదిగో నే ఆయనతో మాట్లాడుతుంటే నువ్వు దెయ్యంలా గుమ్మానికి వేళ్లాడకు."

ఉరుకులు పరుగుల పెట్టుకుంటూ పైకి వెళ్లాము. తీరా చూద్దును కదా నా భయం నిజమే! సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే ఇన్‌స్పెక్షన్ కొచ్చేశాడు. నాయుడు గారు ఏ మాత్రం సమయం వృథా కానీయకుండా ఎవరికో ఆదేశాలిస్తున్నారు. వెనకాల నలుగురు ఆఫీసర్లు లాంటి వాళ్లు కూచోవాలో నించోవాలో తెలియక వంగుని ఉన్నారు.

"నమస్కారం సార్!! మీ లాంటి పెద్దలు మా యూనిట్‌కి రావడం మేం చేసుకున్న అదృష్టం!! కబురు పెడితే మేమే వచ్చే వాళ్లం కదా సార్!"

"ఏం వచ్చే వాళ్లండి, చూస్తునే ఉంటాగా మిమ్మల్నందర్నీ! పట్టు చీరలు కట్టుకుని పేరంటానికొచ్చినట్లు వెడతారు! అసలు వాస్తవాలు మాకు ఎలా తెలుస్తాయి? "

"అదా! ఎంత చిన్న పరిశ్రమలు నడువుతుంటే మాత్రం పాత చీరలు కట్టుకుని తిరిగితే అప్పు పుట్టొద్దుటండీ! మీరు ఏ సెమినార్లు, వర్క్‌షాప్‌లు ప్రారంభోత్సవాలు చేస్తుంటే మేం అక్కడక్కడికి వచ్చి ఆ ఫంక్షనవగానే వెళ్లిపోతాం. పూర్తిగా వర్క్‌షాపయ్యే వరకూ ఉంటే మమ్మల్ని బొత్తిగా పనిలేని వాళ్లమనుకుంటారని. అయినా సార్, మీరెందుకండి! ప్రారంభోత్సవానికొచ్చి టైము వేస్టు చేసుకుంటారు? కనీసం ముగింపు ఉత్సవానికి వస్తే ఆ సెమినార్ కొచ్చిన పెద్దల అభిప్రాయాలైనా తెలుస్తాయి కదా!"

"ఈ పాయింట్ నోట్ చేసుకుంటాలెండి!! మేము ఇక్కడేదో డ్రైనేజి పొంగి పార్లి ఇళ్లు మునిగి పోతున్నాయని విని వెడుతుంటే దారిలో 'ఇది చదవుకున్న వాళ్లు పాతికేళ్ల క్రితం పెట్టిన పారిశ్రామిక వాడ' అని చెప్పారు. ఎలా నడుస్తున్నాయో కనక్కుందామని వస్తే అందులో ఇది మీ యూనిట్టని తెలిసింది. మీ వాడితో ప్రొప్రయిటరు గారిని పిలవమంటే మీరు టి.వి. చూస్తున్నారని చెప్పాడు. ఇంత చదువుకున్న మీరే ఇలా చేస్తే ఇక రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుంది? రాష్ట్రపౌరులుగా మీకేమీ బాధ్యతలు లేవా?"

గుడ్లురుముతూ మా వాడికేసి చూస్తే లెంపలేసుకుంటూ ఎటో చూస్తున్నాడు.

"ఇది మరీ బాగుంది సార్! ఏం తయారు చేయమంటారు? ఎలా తయారు చేయమంటారు! చేసి ఎవరి కమ్మమంటారు? అయినా మేం సరిగ్గా పనిచేస్తున్నామో లేదో కనుక్కోవడానికి మేమేమీ ఒకటో తారీఖున జీతం అందుకోగల భాగ్యశాలులం కాదు గదా! ఉద్యోగుల కంటే ఆఫీసు కొస్తే జీతాలో నాతాలో వస్తాయి. మాబోటి వాళ్లం ఏదో ఒకటి చేయాలి కదా అని పని చేస్తే ఉన్నది కాస్తా పోయినా పోవచ్చు. సర్వమంగళం పాడొచ్చు."

"పని చేస్తే ఎలా పోతుందండీ! కొత్త థీరీలు చెప్పకండి."

"కాదండీ! మరి మేం పనిచేయాలంటే పెట్టుబడి పెట్టాలా! అంటే మళ్లీ అప్పు చేయాలా! అంటే ఉన్నదంతా తాకట్టు పెట్టాలా? పోతే వీధిన పడాలా! పోనీమని తప్పదారి కాస్త ఏమన్నా కలిసొస్తే అలాంటివే ఓ పది యూనిట్లు వస్తే, మాలో మేం తన్నుకు చచ్చి మా పది మంది ఇళ్లు వేలమయ్యాక పది గుడిసెలేసుకు బతకాలా? ఎందుకింత గొడవని మేం ఇప్పుడే కాస్త జాగ్రత్తపడి టి.వి. చూస్తూ కాలక్షేపం చేస్తున్నాం. అయినా అందరి చూపు అమెరికా పెళ్లి కొడుకుల మీద ఉంటే మేవరికాలెవరికి కావాలండి బాబూ!? "

"ఆ వికటపు వితండ వాదం మానేయండి. శ్రద్ధగా పని చేస్తే సాధించలేనిది ఏదీ లేదు. బిల్‌గేట్స్‌ని ఆదర్శంగా తీసుకోండి.

"ఆ!! మమ్మల్ని అంటున్నారు గానీ మీరు మాత్రం మమ్మల్ని చూస్తున్నారా? 'అయిన వాళ్ల కాకుల్లో' అనే పద్ధతిని మీరు ఖచ్చితంగా పాటించట్లేదూ!! మీ అమెరికా టూర్‌లో ఒంటరిగా న్యూయార్క్‌లో తిరుగుతుంటే మా ప్రాణాలెంత కొట్టుకు పోయాయో. ఆ మాత్రం సాయం మాకు చేస్తే మేం మాత్రం పని చెయ్యమా? నాలుగు రాళ్లు (ఇప్పుడు మే సంపాదిస్తున్న లాంటివి కాదు) నిజంగా సంపాయించుకోమా!"

"అలాగయితే అంజిరెడ్డిని చూడండి, రమేష్‌ని చూడండి. వీళ్లంతా మీలా మొదలు పెట్టి జీవితంలో బ్రహ్మాండంగా పైకి రాలేదా? "

"సరే నే వాళ్లని చూస్తా. నేను కొందరి పేర్లు చెప్తా, మరి వినండి. చక్కగా నడుస్తున్న యూనిట్‌ని అలా ఉండనీక ఊళ్లో వాళ్లంతా పైకి రా, ఇంకా పైకి రా, అంటే పైకి రావాలి కామోసనుకుని ఎక్స్పాంషన్ కెళ్లి ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు స్తంభాలు పాతడానికే రెండేళ్లు పట్టిస్తే మొత్తం సిక్కయిపోయిన రాజిరెడ్డిగారిని చూడండి. లిబరేషన్ పుణ్యమా అని మొత్తం కాంపొనెంట్సన్నీ చవగ్గా వస్తున్నాయని వాళ్ల ప్రిన్సిపల్స్ అన్నీ బయట నించి కొనుక్కోవడం మొదలు పెట్టే సరికి ఏం చేయాలో తోచక ఈ దెబ్బెలా తట్టుకోవాలో తెలియక నానా బాధలు పడి చివరికి ఏభై ఏళ్లకే పండు ముసలి అయిపోయిన రామస్వామి గారిని చూడండి. సింగపూర్‌లో బ్యాంకు అప్పిస్తానందని ఉద్యోగం మానేసి అంతా తన సొంత పెట్టుబడితో

పెట్టాక కొల్లేటరల్ చాల్లేదని ఆ బ్యాంకు వాళ్లు తప్పుకుంటే కూలిపోయి ప్రాణాలొదిలేసిన ఆంజనేయులు గారిని చూడండి. నాలుగు వాయిదాలు బాకీ పడిందని ఇరవయి మంది పని చేస్తున్న యూనిట్లోంచి అందర్నీ బయటికి తరిమేసి కార్పొరేషన్ వాళ్లు తాళాలేస్తే మూడేళ్ల నుంచి ఇంట్లో కూచుని గోళ్లు గిల్లుకుంటున్న రత్నమాల గారిని చూడండి! నన్నడిగితే ఇలాంటి అమర జవాన్లని ఎంత మందికి చూపించగలనో!! "

"సరే, మీరంటే చేతకాకో మరే కారణమో అస్త్ర సన్యాసం చేసి టి.వి. చూసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. నేను నానా యాతనలు పడి అన్ని దేశాలు తిరిగి అందర్నీ మన రాష్ట్రానికి వచ్చి పరిశ్రమలు పెట్టండని బతిమాల్తుంటే, మీరు మొన్న ఎవరో అడిగితే ఆలోచించుకోమని సలహా ఇస్తారా? ఇదే నా మీ రాష్ట్ర భక్తి? "

"ఇదెక్కడి కొత్త భక్తిరా దేవుడా! ఉన్న దేవుళ్లు చాలవన్నట్లు? నేనెక్కడ రావద్దన్నానండీ!! చూసుకు రమ్మన్నా! తెలుసుకు రమ్మన్నా! "

"అజ్ఞాన మిచ్చే ధైర్యం విజ్ఞాన మివ్వదని మీకు తెలియదా? అన్నీ తెలిస్తే ఎవడైనా ఇండస్ట్రీ జోలికి వెడతాడా? పెళ్లయ్యాక పడే పాట్లు తెలిస్తే ఎవడైనా పెళ్లి చేసుకుంటాడా? అయినా సమాజంలో అందరూ అంతో ఇంతో హాయిగా బతకట్లా పెళ్లియినా కూడా!! అలాగే ఇదీనూ!! ఒక సారి నీళ్లలో దూకేస్తే ఈత అదే వస్తుంది."

"అంటే మీ లక్ష్యం గట్టుదాకా తీసుకొచ్చి తోసెయ్యడం అన్నమాట!! శుభం! అయితే తోలుకురండి చేతనయినంత మందిని."

"మా వంతు కృషి మేం చేస్తున్నాం! రాష్ట్రం అన్ని విధాలుగా బాగు పడి పెట్టుబడులు రావాలనేగా ఎక్కడెక్కడ నుంచో అప్పులు తెచ్చి రోడ్లేయిస్తున్నాం."

"రోడ్లేస్తే ఇండస్ట్రీలొస్తాయా?"

"మరి పరిశ్రమల కోసం కొన్ని వందల ఎకరాలు కేటాయిస్తున్నాం."

"స్థలం ఉంటే ఇండస్ట్రీలొస్తాయా?"

"కావాల్సినంత పవరిస్తామంటున్నాం."

"పవరుంటే ఇండస్ట్రీలొస్తాయా?"

"మరి బోలెడు రాయితీలుస్తున్నాం."

"ఏం రాయితీలు? అయినా రాయితీలున్నాయని ఇండస్ట్రీ పెట్టి బాగుపడిని వాడిని ఇప్పటి వరకూ చూడలేదు."

"ఎంతో మంది నిరుద్యోగ యువత ఉన్న రాష్ట్రం మనది."

" నిరుద్యోగ యవతుంటే ఇండస్ట్రీలొస్తాయా? ఇంత మంది డిగ్రీలు పుచ్చుకొని కాలక్షేపం చేస్తున్న కుర్రాళ్లలో నేనీ పని సవ్యంగా చేయగలను అని చెప్పగల లక్షణమైన పిల్లల్ని చూపించండి!! చేతగాని వాడు చదరంగ మాడితే వాడి బలగాలే వాడి కాళ్ల కడ్డం పడ్డట్లు, ఏ పనీ సరిగా చేయలేని యవతరాన్ని తయారు చేస్తున్నందుకు మనం సిగ్గుపడాలి."

## సిమ్రాన్

## తెలివి తేటలు

ఈ మధ్య చెన్నైలో చాలా మంది సినిమా వాళ్లతో పాటు చెన్నై, ముంబయ్‌లలో సిమ్రాన్ నివాసాలపై దాడులు నిర్వహించారట. అయితే వాళ్లకి చక్కగా సహకరించి టీలు, కాఫీలు అందించి అన్నీ దగ్గరుండి తెరిచి మరీ చూపించిన సిమ్రాన్‌ని వారు పొగడ్తల్తో ముంచెత్తడమే కాకుండా చక్కటి ఫొటోలు ఆటోగ్రాఫ్‌లతో సహా పొందారట!



"రోడ్లేస్తే ఇండస్ట్రీలు రావు! లాండుంటే రావు, పవరిస్తే రావు, రాయితీలిస్తే రావు. మరేం చేస్తే వస్తాయి? ఏ ప్రభుత్వమైనా ఇంతకన్నా ఏం చేస్తుంది? – మీరే చెప్పండి."

"మా పని మమ్మల్ని చేసుకోనిస్తే వస్తాయి. అయిన దానికి కాని దానికి జైల్లో పెడతామని బెదిరించకుండా ఉంటే వస్తాయి. మా పేమెంట్సు మాకు టైముకి వచ్చేలా చూస్తే వస్తాయి. నిజంగా మార్కెట్లో డిమాండున్న వస్తువులను గుర్తించి చేతనయిన వాళ్లని క్షుణ్ణంగా పరీక్షించి వాళ్ల కిచ్చి వాళ్ల కష్ట సమయాల్లో కూడా తోడుంటే వస్తాయి. మాలో మా కే పోటీ పెట్టి మమ్మల్నందర్నీ మూకుమ్మడిగా దివాళా తీయించకుండా ఉంటే వస్తాయి."

"ఇన్ని విధాలుగా తోడుండటం ఏ ప్రభుత్వానికైనా సాధ్యమేనా? పెద్ద పరిశ్రమాధిపతులు కదా!! మీరే చెప్పండి? "

" అన్నిటికీ సరైన తెలుగు పదాలు లేక మమ్మల్నిలా వెక్కిరిస్తున్నారు గానీ మేం దేని కధిపతుల మండీ బాబూ!! మా వన్నీ తాకట్టుబతుకులేగా! మేం కేవలం పదిమందికి పని కల్పించగల పెద్ద జీతగాళ్లం! మాకు పరిశ్రమ యజమానులని బిరుదిచ్చి ఊరు పట్టనన్ని రూల్స్ పాటించమంటారు. మా దగ్గర మనివాళ్లు 8 గంటలు పని చేస్తే, 18 గంటలు పనిచేసే కష్ట జీవులం మేం. మా వన్నీ పూర్తి స్వంత బాధ్యతతో పూర్తి తనఖాలతో నడిచే చిన్న పరిశ్రమలు. మా దగ్గర ఏ షేర్లూ, ఏ ప్రజాధనమూ లేదు. అతి తక్కువ పెట్టుబడితో ఎంతో నిరద్యోగ సమస్యని తీర్చగల ఏకైక సాధనాలం. మమ్మల్ని కాపాడండి. వృక్షో రక్షతి రక్షితః అని రాసి తిరుపతిలో చెట్లకి వేలాడదీసినట్లు "పరిశ్రమో రక్షతి రక్షితః" అని రాసి మీ ఆఫీసుల్లోనూ, బ్యాంకుల్లోనూ పెట్టుకోండి! జలుబు చేసేటట్లుంది ఒక్క కోల్డరిన్ ఇవ్వండి మహానుభావులారా అని బ్యాంకు కెడితే ఆ జలుబు కాస్తా ఏ ఫ్లూ లోకో, నిమోనియాలోకో దింపి రోగ నిర్ధారణకే చిప్పా కర్రా చేతికొచ్చి ఆ పేషంటు హరీ మన్నాక, ఇంట్లో మిగిలిన వాళ్లు పదమూడో రోజు పాయసం వండుకు తినే టైముకి పావు కోల్డరిన్ శాంక్షన్ చేశం, వారసులందరూ సంతకాలకి రండనే పరిస్థితి నుంచీ పరిశ్రమని కాపాడండి.

ఆ... ఆగండాగండి. వెళ్లిపోకండి... వెళ్లిపోకండి..."

"లే! లే! ఎన్ని మాత్రలు మింగావు? నిద్ర పట్టడం లేదనడం రెండు మూడు కాంపోజులు మింగడం! ఇది వరకయితే ఎన్.టి.ఆర్. కల్లోకొచ్చేడు, నాగేశ్వర్రావు కల్లో కొచ్చాడు అని కాల్చుకు తినేదానివి. ఇప్పడేకంగా క్లింటనొచ్చాడా... మేనకా విస్కీ సమేతంగా?"

"కాదండీ! అయినా వాడి తప్పేముంది చెప్పండి. ఆ అమెరికా పీనుగులు భారత భాగవతాలు చదవక వాళ్ల వాళ్లనలా అల్లరి పెట్టుకుంటున్నారు, గానీ ఏ మగాడయినా ఏం చేస్తాడంత చక్కని చుక్క వెంటబడితే? ఇంతకీ నాకు కల్లోకొచ్చింది మన సి.ఎం. గారండీ!"

"ఆయన నిజంగానే ఎవర్నీ నిద్రపోనీయడం లేనట్లుంది."

" ఏదో రాష్ట్రాన్ని బాగు చేయాలని తాపత్రయ పడుతున్నాడు కదా అని నాకు తోచిన నాల్గు ముక్కలు మాట్లాడుతూంటే మీరు లేపేశారు. ఎప్పుడూ ఇంతే! నన్నే పనీ సవ్యంగా పూర్తి చేయనీయరు!"

"మంచినీళ్లు తాగి మరీ పడుకో! నీ దండకం మొదలు పెట్టుంటావు!! ఆయన హడిలి పారిపోయుంటాడు!"